
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 03 | మే | 2026 | పేజీలు: 08

# పేదల సంక్షేమమే ధ్యేయం

## మంత్రి కోమటిరెడ్డి





నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలే కాకుండా, ప్రజలకు చెప్పని అనేక కొత్త కొత్త పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భావనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన నల్గొండ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు గ్రామ, మండల స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు మహిళలకు ఉచిత సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్, వంటి ఆరు గ్యారెంటీలను ఇచ్చి అమలు చేస్తున్నదని, అంతేకాక ఇవ్వని వాగ్దానాలు, దేశంలో ఎక్కడా లేనివిధంగా పూర్వ ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వపరంగా మధ్యాహ్న భోజనం ..మిగతా 2లో

# సంక్షేమం.. ప్రగతి రెండు చక్రాలు

గ్రామాల పట్టణాల అభివృద్ధే లక్ష్యం..

షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..

ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి

అతివేగం ప్రమాదానికి కారణం

ఆ రోడ్డు ప్రమాదంలో మనం కూడా ఉండవచ్చు

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

అడిషనల్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి

షాద్ నగర్‌లో ప్రజా పాలనలో అధికారుల అవగాహన

హాజరైన నియోజకవర్గ వ్యాప్తంగా సర్పంచులు ప్రజలు!

2









# గిరిజన మహిళలకు ఆర్థిక చేయూత



## పండించిన పంటలకు మార్కెట్

## భద్రాద్రిలో పర్యటించిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**భద్రాచలం, అక్షిత ప్రతినిధి :** అడవులలో సేకరించే అటవీ ఉత్పత్తులు, సేంద్రియ ఆర్గానిక్ ఉత్పత్తులు, ఎస్ హెచ్ జి, గిరిజన మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడానికి ఎంతో దూర దృష్టితో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ కృషితో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ చాలా అద్భుతంగా ఉందని , శనివారం భద్రాచలంలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఐటీడీఏ, పిఓ బి. రాహుల్ ను అభినందించారు.. ఈ నేపథ్యంలో భద్రాచలం పట్టణంలోని భద్రగిరి మార్ట్ ను మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ..మిగతా 2లో



# రైతులు ఏడుస్తుంటే సంబరాలెందుకు ?

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో రైతులు ధాన్యం కొనుగోళ్ల కోసం రోడ్లపై పడిగాపులు కాస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం “99 రోజుల ప్రజాపాలన సంబురాలు” పేరుతో ఉత్సవాలు జరుపుకోవడం దారుణమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాకలో నిర్వహించిన ప్రజాప్రతినిధుల సమావేశం లో ఆయన రైతుల సమస్యలపై గళమెత్తగా, అధికారులు మైక్ నిలిపివేయడంతో ..మిగతా 2లో

# ప్రతిష్టాత్మకంగా ప్రగతి ప్రణాళిక

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అధికారులు అమలు చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**కోదాడ, అక్షిత ప్రతినిధి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడమే లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

ఆదివారం ।03। మే । 2026

# సంక్షేమం.. ప్రగతి రెండు చక్రాలు

## గ్రామాల పట్టణాల అభివృద్దే లక్ష్యం..!

## షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..!

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా షాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల,మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఏయే మండలాలకు ఏఏ శాఖ ద్వారా లబ్ధిదారులకు ఎన్ని నిధులు చేకూరాయో అనే అంశంపై 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమాన్ని షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఆర్డిఓ సరిత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని విద్య వైద్యంతో పాటు రైతులకు రైతు భరోసా రైతు బీమా అవసరమైన రైతన్నకు ట్రాన్స్ఫార్మర్లు అందిస్తున్నామని అన్నారు విద్యా వైద్యానికి పెద్ద పీఠ వేస్తున్నామని గురుకులాల్లో, పాఠశాలలో, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని




అందిస్తున్నామన్నారు తెలంగాణ రాష్ట్ర మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నామని గ్యాస్ సిలిండర్ ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో నిరుపేదల ఆడపిల్లలకు పెళ్లి కానుకగా సహాయం అందిస్తున్నామన్నారు.

### ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అడిషనల్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి

నేటి సమాజంలో రకరకాల వ్యాధులు వస్తున్నాయని ముఖ్యంగా మహిళలు గతంలో రొమ్ము క్యాన్సర్ లాంటి వ్యాధి బారినపడి తీవ్ర ఇబ్బందులు పడ్డారని నేడు రకరకాల వ్యాధులు దరిచేరే అవకాశం ఉందని ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు అదేవిధంగా అతివేగం ప్రమాదానికి కారణం అవుతుందని ఆ రోడ్డు ప్రమాదంలో మనం కూడా ఉండవచ్చని కాబట్టి ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాలను నడపాలని సూచించారు సైబర్ క్రైమ్ బారిన పడి ఎంతో మంది మోసపోతున్నారని తమ ఆధార్, ఓటిపి, గుర్తు తెలియని వ్యక్తులకు చెప్పకూడదని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్ ను పరిశీలించారు స్టాల్స్ లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు ఫ్రూట్స్ న్యాచురల్ గా తయారు చేసిన షర్బతులాంటిది పరిశీలించారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఓ స్టాల్లో ఓ హ్యాండ్ బ్యాగును కలెక్టర్ కిరణ్మయి కొనుగోలు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వాం,వైస్ చైర్మన్ అందే మోహన్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్ సునీత, మండల విద్యాధికారి మనోహర్ , ఫరూక్ నగర్ మండల తాహసిల్దార్ నాగయ్య ఎంపీడీవో బన్సీలాల్ అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు ఆర్థిక చేయూత

**మొదటి పేజీ తరువాయి...**

ఇతర అధికారులతో కలిసి మంత్రి భద్రగిరి మార్ట్ ను సందర్శించి మార్ట్ లోని అటవీ ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగకరమైన అనేక అటవీ వస్తువులను ఈ మార్ట్ లో అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమని, ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఎస్ హెచ్ జి గిరిజన మహిళలు, ఆర్గానిక్ పంటలు పండించే గిరిజన రైతుల ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడంతో పాటు స్థానిక గిరిజన కుటుంబాలకు ఆర్థిక బలాన్ని అందించే సదాశయంతో ఏర్పాటు చేసిన ఈ మార్టును స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని, భద్రగిరి మార్ట్ లో అందుబాటులో ఉంచిన గిరిజనుల సాంప్రదాయ ఉత్పత్తులు, వారి ప్రతిభకు సరైన గుర్తింపు ఇవ్వడం, అలాగే వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, భద్రాచలం ప్రజలు గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసి, గిరిజన ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు, గిరిజన రైతులకు ఆర్థికంగా చేయూత అందించాలని ఆయన సూచించారు...

అనంతరం,భద్రగిరి మార్ట్ ఆవరణలో మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ మహామారి నిర్మూలన సంబంధించిన బ్రోచర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, ఐటీడీఏ పి ఓ బి, రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఏడుస్తుంటే సంబరాలెందుకు ?

**మొదటి పేజీ తరువాయి...**

నిరసనగా సభను బహిష్కరించి ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు ధాన్యం కొనకుండా గోదాముల వద్ద తిరుగుతుంటే, ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఏమి సాధించారో చెప్పాలి అని ప్రశ్నించారు. తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మల్లన్నసాగర్ నిర్మించి నీళ్లు అందించారని, కానీ ప్రస్తుతం ఉపకాలువల నిర్మాణాన్ని పూర్తిగా పక్కన పెట్టి, ఉన్న కాలువల్లో కూడా పూడిక తీయక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. మా కూడవెల్లి కాలువల్లోకి వస్తున్న నీళ్లు ఏ ప్రాజెక్ట్ ద్వారా వస్తున్నాయో చెప్పాలి అని నిలదీశారు. జిల్లా కలెక్టర్ పూర్తిగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ శాఖలపై ఎలాంటి పట్టు లేకపోవడం వల్ల జిల్లాలో పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని శాఖలు నిర్వీర్యమైపోయాయని, గ్రామీణాభివృద్ధి నుంచి సాగునీటి వరకు ప్రతి రంగం దెబ్బతిన్నదన్నారు.

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమం కోసం 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా, రైతు వేదికలు, గోదాములు, భారీ సాగునీటి ప్రాజెక్టులు నిర్మించామని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులకు భరోసా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో కులవృత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయని, చేపల పంపిణీ ఆగిపోయిందని, గొర్రెల పంపిణీ నిలిచిపోయిందని అన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలు తీవ్రమయ్యాయని, చెరువులు, కుంటలు పిచ్చి మొక్కలతో నిండిపోయి అలుగులు, తూములు ధ్వంసమవుతున్నాని చెప్పారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి నిధి కూడా విడుదల చేయడం లేదని ఆరోపించారు.

మాకు ప్రోగ్రెస్ కార్డులు కాదు... ప్రజలకు నిజమైన ప్రోగ్రెస్ కావాలి" అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు రైతులకు న్యాయం చేయాలని కోరుతూ, వర్షాలు పడే ముందు వెంటనే ప్రత్యేక అధికారులను నియమించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలను మోసం చేసే ఉత్సవాలు వెంటనే నిలిపివేసి... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి" అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ భాగ్య వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి...**

అందించనుందని తెలిపారు. ఉదయం రాగి జావ, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం సమయంలో అల్పాహారం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏదైనా ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనుందని తెలిపారు. ఇది తెలంగాణలో విప్లవాత్మకమైన పథకం అని అన్నారు. ఈ పథకం కింద సంవత్సరంలో 1400 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉచిత విద్యుత్తు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేయడం జరిగిందని, తిరిగి తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఉచిత బస్సు పథకం కింద రెండు కోట్ల 86 లక్షలు మంది మహిళలు బస్సులలో తిరగడం జరిగిందని, ఉచిత విద్యుత్ కింద 5000 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు . నల్గొండ పట్టణంలో రామగిరి టెంపుల్ నుండి దేవరకొండ రోడ్డు వరకు 15 కోట్ల రూపాయలతో రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని, జాబ్ మేళా ద్వారా 5000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పించి అపాయింట్మెంట్ ఆర్డర్లు కూడా ఇస్తున్నట్లు చెప్పారు. న్యాక్ కేంద్రం ద్వారా టైలరింగ్, మెకానిక్ ఇతర ట్రేడులలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ఇంకా మరిన్ని కోర్సు ప్రవేశపెడతామని తెలిపారు. మహిళలకు ఆసక్తి ఉన్నవారందరికీ ప్రత్యేకించి మిషన్ నేర్చుకున్న వారందరికీ కుట్టు మిషన్లు ఇస్తామని చెప్పారు. నల్గొండ నియోజకవర్గంలో 740 మంది ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఇంకా ఇండ్లు మొదలు పెట్టలేదని, ఈ నెలాఖరు నాటికి చేపట్టిన ఇండ్లన్నీ పూర్తి కావాలని ,ఎవరైనా ఇండ్లు నిర్మించుకునేందుకు



ఇష్టం లేనట్లయితే తక్షణమే రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని, అలాంటి జాబితాను సోమవారం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలాంటి వారి స్థానంలో కొత్త లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, జూన్ నుండి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు పొందేందుకు అనుమతి వస్తుందని, అందువల్ల మే చివరినాటికి నిర్మాణం చేపట్టిన ఇండ్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇండ్లను నిర్మించడం జరుగుతున్నదని తెలిపారు.

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో దగ్గరగా ఉండేందుకు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలను చదివి వినిపించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. డిప్యూటీ మేయర్ అష్రాఫ్ అలీ , రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర పవార్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రతిష్టాత్మకంగా

# ప్రగతి ప్రణాళిక

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశం కోదాడలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలనలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు శానిటేషన్, త్రాగు నీరు, విద్యా, వైద్యంలపై అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు చేశామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు అవుతున్నాయా లేదా అని అధికారులు మానిటరింగ్ చేస్తూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి ఏ విధంగా పరిష్కారం చేయాలనేది కార్యచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధి కొరకు గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి వినతులు స్వీకరించాలని తెలిపారు. పిహెచ్సిలను బలోపేతం చేసే క్వాలిఫైడ్ డాక్టర్లు, సిబ్బందితో గ్రామాలలో వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కోదాడ ఏరియా హాస్పిటల్ అప్ గ్రేడ్ చేయడం జరిగిందని, ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద మరణిస్తే కుటుంబం రోడ్డున పడుతోందని. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి వడ్డీ రహిత రుణాలు, రేషన్‌లో సన్న బియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు.

# ప్రజా ప్రభుత్వానికి సంక్షేమం,

# అభివృద్ధి రెండు కళ్ల వంటివి

**రెండింటిని సమానంగా ముందుకు తీసుకుపోవడమే ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని రంగాల్లోనూ మహిళలకు పెద్దపీట**

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**

**ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి**

**వనపర్తి నియోజకవర్గంలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి కార్యక్రమం నిర్వహణ**





**వనపర్తి అక్షిత ప్రతినిధి :** ప్రజా ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల వంటివని, రెండింటిని సమానంగా ముందుకు తీసుకుపోవడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వనపర్తి నియోజకవర్గ స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, జెడ్పి సీఈవో యాదయ్య, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపించి, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని చదివి వినిపించారు. అనంతరం వనపర్తి నియోజకవర్గం లో ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్ధి పొందుతున్న వారి వివరాలను తెలియజేసారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు రుణ మాఫీ పథకం ద్వారా 29,455 మంది రైతులకు రూ. 201 కోట్ల లబ్ది చేకూర్చడం జరిగింది అన్నారు. రైతు భరోసా కింద 83,964 మంది రైతులకు రూ. 91 కోట్ల పెట్టుబడి సాయం అందించమన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 26,678 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించి రూ. 286 కోట్లు వారి ఖాతాల్లో వేసినట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో 74,846 రేషన్ కార్డులు ఉండగా వాటిలో 35,837 కార్డులు ప్రజా ప్రభుత్వం లో కొత్తగా జారీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం లో 30,812 లబ్ధిదారులకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించి కరెంటు బిల్లుల భారం తగ్గించిందాన్నారు. అదేవిధంగా నియోజకవర్గం లో మొత్తం 3978 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సొంతం ఇంటి కల నెరవేర్చ మన్నారు. నియోజకవర్గం లో మొత్తం 4600 స్వయం సహాయక సంఘాలకు రూ.14 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళలకు 50,617 ఏక రూప చీరలు, 27,566 మందికి చేయూత పెన్షన్ లు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఇప్పటికే మనం గ్రామస్థాయి మండల స్థాయి సభలను నిర్వహించుకున్నామని, ప్రస్తుతం నియోజకవర్గస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామని త్వరలోనే జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి కార్యక్రమాలను కూడా జూన్ రెండవ తేదీన విజయవంతంగా నిర్వహించుకుందామని తెలిపారు.

ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ. 313 కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ రుణాల రెండు సంవత్సరాల సంబంధించిన చెక్కును, స్వయం సహాయక సంఘాలకు రూ.12.32 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాలు చెక్కును ముఖ్య అతిథులు అందజేశారు. వనపర్తి మండల మహిళా సమాఖ్య విక్కీ పౌల్ట్రీ యూనిట్ కోసం రూ. 3 లక్షల చెక్కును, మండల మహిళా సమాఖ్యలకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎన్ ఆర్ ఎల్ ఎం గ్రాంట్ కింద రూ. 5.97 కోట్ల విలువైన చెక్కును అందజేశారు. గ్రామ సంఘాలకు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రూ. 4.42 కోట్ల కమిషన్ చెక్కును అందజేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర, పెబ్బేరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ప్రమోదిని, సిపిఓ హరికృష్ణ, డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా స్థాయి అధికారులు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.2

## ఉగాది డైరీ అభినందనీయం మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:** టీయూడబ్ల్యూజే (ఐజేయు) వరంగల్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో రూపొంది ంచిన ఉగాది పరాభవనామ సంవత్సరం డైరీ- 2026 నీ, రాష్ట్ర దేవాదాయ శాఖ, అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ తెలుగు సంవత్సర డైరీ ని వరంగల్ ఐజేయు యూనియన్ డైరీని రూపొందించడం అభినందనీయమన్నారు. వరంగల్ యూనియన్ కమిటీనీ మంత్రి కొండా సురేఖ అభినంది ంచారు..ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు శ్రీరాశీ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం నిర్మాణం శంకుస్థాపన

**ప్రారంభించిన కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి, సుధాకర్ రెడ్డి**



**వరంగల్, అక్షిత బ్యూరో:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్ లో 5 లక్షల కార్పొరేషన్ నిధులతో గోకుల్ నగర్ లో చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి సుధాకర్ రెడ్డిలు ప్రారంభించారు. రజక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పారుపల్లి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యంత వెనుకబాటులో ఉన్న వర్గాల కోసం ఈ కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరుగుతుందని ఇక్కడ ఉండే యువత మహిళలు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునే ందుకు పుస్తక పఠనం సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకొని రజకుల చైతన్యం అభివృద్ధి కోసం ఈ కమ్యూనిటీ హాల్ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు లింగయ్య, కుమార్, కుమారస్వామి, పరమేశ్వర్, రామాంజనేయులు, సుజాత, స్వప్న ,అనిత, కనకరాజు, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బ్యాగును కొనుగోలు చేసిన అడిషనల్ కలెక్టర్.!



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్లో 99 రోజుల ప్రజాప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన జిల్లా అడిషనల్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి ,ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను పరిశీలించారు నాణ్యమైన చిరుధాన్యాలు ఫ్రూట్స్ రకరకాల స్టాల్స్ ను పరిశీలించిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ఓ స్టాల్లో హ్యాండ్ బ్యాగును కొనుగోలు చేశారు మహిళలు రోజురోజుకు అన్ని రంగాల్లో మరింత ఎదగాలని సూచించారు...

# యువత మత్తుకు దూరం ఉండాలి

**జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్...**



**భద్రాచలం (అక్షిత ప్రతినిధి ):-** మండల లీగల్ సర్వీసెస్ సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్య ంలో శనివారం భద్రాచలం పట్టణంలోని జ్యుడీషి యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అనుసంధానం తో నషాముక్త కార్యక్రమం నిర్వహించారు.. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యలు వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, సామాజిక ఆర్థిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం నిర్వహి ంచిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శ్రీ శివ నాయక్ హాజరై నారు.. అనంతరం, ఆయన మాట్లాడుతూ, ప్రజలు మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నివారిం చాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత ఒక పదార్థాలకు ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ పెంచాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ దుర్గా భవాని , బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాస్ భద్రాచలం పట్టణ, సీఐ నాగరాజు , డి,సి,పి,యు డి,హె,చ్,ఈ,డబ్ల్యూ ఎస్ ఏ కె హెచ్ ఐ, సి హెచ్ ఎల్,దక్షిత, అడిక్షన్ ప్రతిని ధులు, న్యాయవాదులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే 2వ సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో మే 2వ, తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం జరిగింది. సిపిఎం మండల కమిటీ సభ్యుడు వెలిశాల గ్రామ శాఖ కార్యదర్శి చిత్తలూరు సోమయ్య అరుణ పతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అమెరికా చికాగో నగరంలో కార్మికుల హక్కుల రక్షణ కోసం నేల కొరిగిన అమరవీరుల సాక్షిగా ఈ అరుణ పతాకం ప్రపంచ మానవాళికి కొండంత అండగా నిలిచిందని ఆయన అన్నారు. మన దేశంలో ఎర్ర జెండా కమ్యూనిస్టుల నాయకత్వంలో అనేక పోరాటాలు చేసిన చరిత్ర ఎర్రజెండాకే ఉందని తెలిపారు.


నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కమ్యూనిస్టుల నాయకత్వంలో అమలులోకి వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి రైతులు వ్యవసాయ కార్మికుల పొట్టలు కొడుతూ పేద ప్రజలపై పెనుబారాలు మోపుతుందని, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం బూచిగా చూపెడుతూ నిత్యం వంట గదిలో వాడే గ్యాస్ బండ ధరలను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరిచిందని, పెట్రోల్ డీజిల్ కొరతను సృష్టించి మధ్యతరగతి వారిపై కూడా పెనుబారాలు మోపుతుందని విమర్శించారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను చూసి చూడనట్టు వ్యవహరిస్తూందన్నారు.

అందుకే ఈ మేడే దినోత్సవ స్ఫూర్తితో ప్రజలు పేదలు మహిళలు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు అంతా ఏకమై పాలకవర్గాలపై రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు కడారి లింగయ్య, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు బూర్గుల ప్రభాకర్,

ఆకుల సోమయ్య, ధూపటి శంకరయ్య, దూపటి రాములు, ధూపట్టి లింగయ్య, ధూపటి రాజు, పాల బిందెల సోమయ్య, చిత్తలూరి నర్సయ్య, తాతర బోయిన లింగయ్య, తాపీ సంఘం మేస్త్రి ఏపూరి ఐలయ్య, కడారి లింగయ్య, కళాకారుడు ఏపూరి యాకయ్య, ఏపూరి శ్రీరాములు కళాకారుడు ఏపూరి ఎల్లయ్య, చేరుపోతుల సోమయ్య, ఏపూరి మంజుల, గిల కత్తుల మంజుల, ఏపూరి జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## జరుపుల యశ్వంత్ ఎంబిబిఎస్ డిగ్రీ పట్టాన్ని పొందారు

### వారికి గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు




**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** లింగాల బంజారా వీధి జర్పుల మోతిరామ్ టీచర్ కుమారుడు జరుపుల యశ్వంత్ ఎంబిబిఎస్ డిగ్రీ పట్టాన్ని ఎంబీబీఎస్ పొందారు .అతనికి మన అందరి తరపున కంగ్రాట్యులేషన్స్ తెలియజేశారు అదేవిధంగా లింగాల గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎవరెస్టు శిఖరంపై రాహుల్ ముద్రలి ...!

### భద్రాచలం ఐటీడీఏ, పి ఓ పై గిరిజన యువకుడి అభిమానం....

**భద్రాచలం (అక్షిత ప్రతినిధి)** భద్రాచలం ఐటీడీఏ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం. ఒక అధికారి పట్ల ప్రజలకు ఉండే కృతజ్ఞత సరిహద్దులు దాటి, సముద్ర మట్టానికి వేల మీటర్ల ఎత్తున ఉన్న ప్రపంచ శిఖరాగ్రానికి చేరుకుంది.

**-సాహస యాత్ర విశేషాలు...**

పెనుబల్లి మండలం వి.ఎం బంజర్ గ్రామానికి చెందిన బి. మోతీ కుమార్ అనే గిరిజన యువ కుడు గతంలో మౌంట్ కిలి మంజరో పర్వతం 5 8 9 5 మీటర్లు, మౌంట్ ఎలబ్రస్ పర్వతం 5642 మీటర్లు అధిరోహించి రావడం జరిగిందని, ప్రస్తు తం ఎవరెస్ట్ శిఖరం సముద్ర మట్టానికి 5,364 మీటర్ల ఎత్తులో ఉన్న బేస్ క్యాంప్‌కు వరకు వెళ్లి వచ్చాడు, త్వరలో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహి ంచబోతున్నాడు. దీనికి అతను, దాతల సహ కారం కోరుతున్నాడు.

**-హిమ శిఖరాల నుండి వీడియో సందేశం...**




మోతీ కుమార్ ఎవరెస్ట్ మంచు కొండల నుండి పంపిన సందేశం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది."సార్, గిరిజనుల సంక్షేమం కోసం మీరు పడుతున్న కష్టానికి ప్రతిఫలంగా, మీపై ఉన్న అభిమానంతో ఈ ఫ్లెక్సీని తీసుకొని వచ్చాను ధన్య వాదాలు అని ఆ యువకుడు సందేశం పంపిం చడం జరిగింది.ఒక ఐఏఎస్ అధికారి పట్ల గిరిజన యువతకు ఉన్న ఈ అచంచలమైన ప్రేమాభి మానాలు, ప్రజా సేవకు పారదర్శకమైన పాలన తోడైతే ఎలాంటి ఫలితాలు ఉంటాయో అనడానికి నిదర్శనం,ప్రజల నుండి ఏ అధికారికైనా అభిమా నంతో కూడిన గౌరవం లభించడం మనం చూస్తు ంటాం కానీ గిరిజనుల సంక్షేమం కోసం పాటుప డుతున్న ఐటీడీఏ పీవో బి రాహుల్ కి దేశంలోనే మొట్టమొదటిసారి ఇంతటి అరుదైన గౌరవం దక్కడం విశేషం.

**-పీఓ రాహుల్ ఐ ఏ ఎస్ 'స్వర్ణ యుగం...**

గిరిజన ప్రాంత అభివృద్ధిలో పీఓ రాహుల్ రెండేళ్ల లోపు పాలన ఒక అద్భుతమైన మార్పును తెచ్చింది. గిరిజన సంస్కృతిని భద్రపరిచేందుకు అత్యాధునిక గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయటం, గిరిజన ఉత్పత్తుల కోసం 'భద్రగిరి మార్ట్ 'సృష్టించి, వారిని వ్యాపారులుగా మార్చడం, విద్య, వైద్యం, సాగు మరియు తాగునీటి సౌకర్యాల కల్పనలో విప్లవాత్మక మార్పులు తీసుకోవచ్చారు...

అంతే కాదండోయ్ ఆదివాసీ జేఏసీ ద్వారా 'ఆదివాసి వికాస రత్న"బిరుదు నేపథ్యంలో గిరిజన ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు...

## ఘనంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### 21 వ తిరు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు

### రామాపురం గ్రామంలో అంబరాన్నంటిన కళ్యాణ మహోత్సవ సంబరాలు

### కళ్యాణ నిర్వహకులుగుడి చైర్మన్ నిగిడాల వీరయ్య







**కోదాడ అక్షిత ప్రతినిధి** చిలుకూరు మండల పరిధిలోని రామాపురం (కట్ట కొమ్ముగూడెం) గ్రామంలో కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుడి చైర్మన్ నిగిడాల వీరయ్య మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వైశాఖ పౌర్ణమి నాడు కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తామని, చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని తలకించేందుకు వస్తారని, గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరం వచ్చే ఈ కళ్యాణాన్ని ఎంతో గొప్పగా కొలుస్తారని అన్నారు.దాతల సహకారంతో గుడిని వీధి దీపాలతో సుందరంగా అలంకరిస్తామని సుమారు 6 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రతి సంవత్సరం కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఈ సంవత్సరం 21వ తిరు కల్యాణంగా ఘనంగా నిర్వహించామని, గుడి ఆవరణలో కొలువై ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ పూజ కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా వేద పండితులు గుడి ప్రధాన అర్చకులు ముడుంబై శేషా చార్యులు, సహాయ అర్చకులు లవకుశ చే ,వేదమంత్రాలతో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్, దేవాలయ కమిటీ సభ్యులు ,వైస్ చైర్మన్ వేమూరి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సాదే నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి వేమూరి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పాయలి కోటేశ్వరరావు, తిపిరిశెట్టి కృష్ణ, గన్నా కోటేశ్వరరావు ,తిపిరిశెట్టి శ్రీనివాసరావు, పాయలి వెంకటనారాయణ, వేమూరి వెంకటయ్య, కొట్టం శ్రీనివాసరావు, పాయలి ధనమూర్తి, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## "డ్రగ్స్‌కు నో చెప్పండి.. జీవితానికి అవును చెప్పండి"

### నిర్మల్, ఖానాపూర్, భైంసాలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్ నిరోధక అవగాహన ర్యాలీలు

### యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అధికారుల పిలుపు








**నిర్మల్ అక్షిత బ్యూరో:--** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా మద్యనిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం డ్రగ్ దుర్వినియోగ నిరోధక అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడ్డాయి. జిల్లా మద్యని షేధ మరియు ఎక్సైజ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ రజాక్ ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణం, ఖానాపూర్, భైంసా ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ప్రజలకు మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, ఆరోగ్య, సామాజిక, ఆర్థిక పరమైన నష్టాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. అనంతరం "సే నో టు డ్రగ్స్" నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ప్రజలతో కలిసి "డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి అవును చెప్పండి" అనే ప్రతిజ్ఞ చేయించారు. యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకునే అలవాట్లకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మద్యనిషేధ మరియు ఎక్సైజ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ రజాక్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సీఐ అక్బర్ హుస్సేన్, నిర్మల్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ రంగస్వామి, ఎస్సై అభిషేకర్, డీటీఎఫ్ టీమ్ ఎస్సై సింధు, భైంసా ఎస్సై గజేందర్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో వచ్చిన మార్పులను ప్రజలకు తెలియజేయాలి

**పథకాల లబ్ధిదారులకు చెక్కులు, మిషిన్లు, చీరల, పంపిణీ**

**మంత్రి కొండా సురేఖ**







**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం సాయి కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, సంబంధిత వార్డుల కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా జిల్లాలో వచ్చిన మార్పులను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా ఈ నియోజక వర్గ సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ పరిపాలనలో ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వరంగల్, ఖిలా వరంగల్ మండలాల ప్రజలకు రూ.4,21,48,836 మొత్తాన్ని 421 మంది లబ్ధిదారులకు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. మైనార్టీ మహిళలకు రెండో విడతలో భాగంగా 248 కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.నేతన్న భరోసా పథకం ద్వారా చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.18,000 చొప్పున (త్రైమాసికంగా రూ.4,500), అనుబంధ కార్మికులకు సంవత్సరానికి రూ.6,000 (త్రైమాసికంగా రూ.1,500) చొప్పున మొదటి విడతగా రూ.78,52,500 మొత్తాన్ని 252 మంది లబ్ధిదారులకు అందజేశారు. అదనంగా 64,339 ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కూడా పలువురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ ద్వారా పేదల ఆకలి తీర్చారని అన్నారు. అధికారులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి చొరవతో జిల్లాలోని ఆలయాల అభివృద్ధికి నిధులు అందుతున్నాయని తెలిపారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు 10 అంశాల్లో 5 అంశాలు పూర్తయ్యాయని, మే 4 నుంచి జూన్ 12 వరకు వ్యవసాయం, విద్య, యువజన-క్రీడలు, మహిళా, పర్యావరణ రంగాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి అంశానికి నోడల్ అధికారులను నియమించి బృందాలుగా పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో అధికారులు ప్రజలు,ప్రజా ప్రతినిధులు అందరూ కలిది స్పష్టమైన మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ విజయ లక్ష్మి డిబిసిడిఓ పుష్పలత డి డబ్ల్యూ ఓ రాజమణి, జియో ఇండస్ట్రియల్ నరసింహమూర్తి, డి ఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, వరంగల్ ఖిలా వరంగల్ తాసిల్దార్లు శ్రీకాంత్ ఇక్బాల్, బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, కార్పొరేటర్ లు సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ ,చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత, పోశాల పద్మ ,భోగి సువర్ణ, బైరబోయిన ఉమా, పల్లం పద్మ, దిడి కుమార స్వామి, వస్కుల బాబు, మరుపల్ల రవి ముష్కమల్ల అరుణ తదితరులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను మంత్రి ప్రారంభించారు. అందులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేసిన కార్యక్రమాల ఛాయా చిత్రాల స్టాల్ తో పాటు వివిధ శాఖల స్టాల్స్ ను కూడా మంత్రిగారు సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్, అక్షిత బ్యూరో;** మెడికల్ విద్యకు సంబంధించి రేపు జరిగే నీట్ ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా లిసెక్షన్ 163 బీ , ఎన్,ఎస్,ఎస్. (144 సెక్షన్)లి అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 11 పరీక్ష కేంద్రాల్లో హన్మకొండ,వరంగల్ కాజీపేట ,జనగామ వున్నాయి ఆదివారం మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించబడుతుందని . పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు .సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.

పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు

# నూతన ఎస్ ఐ చంద్రకాంత్‌ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన శ్రీనివాస్ రావు



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** లింగాల మండల పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై చంద్రకాంత్ ని ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న.పట్టణ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంచేటి శివ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ కోర్సులకు ప్రవేశ పరీక్ష దరఖాస్తుల ఆహ్వానం

**భైంసాలో మైనార్టీ విద్యార్థులకు అడ్వాన్స్ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్, మల్టీ లాంగ్వేజ్ డీటీపీ కోర్సు**

**ఎస్సెస్సీ ఉత్తీర్ణులకు సువర్ణావకాశం**




**భైంసా అక్షిత ప్రతినిధి:--** తెలంగాణ స్టేట్ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో మైనార్టీ యువత, విద్యార్థి--విద్యార్థినులకు నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందించి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ఉచిత కంప్యూటర్ కోర్సుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అకాడమీ ప్రతినిధులు తెలిపారు.

ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో అడ్వాన్స్ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు మల్టీ లాంగ్వేజ్ డీటీపీ కోర్సులు పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు.

ఈ కోర్సులో ప్రవేశం పొందేం దుకు అభ్యర్థులు కనీసం ఎస్సెస్సీ ఉత్తీర్ణులై ఉండాలని, వయస్సు 30 సంవత్సరాలు మించ కూడదని పేర్కొన్నారు.

మైనార్టీ యువతకు ఆధునిక కంప్యూటర్ విద్య అందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలి పారు. అర్హత కలిగిన అభ్యర్థులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలు, దరఖాస్తు ఫారాల కోసం భైంసాలోని ఉర్దూ అకాడమీ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ (ఉర్దూ ఘర్, షాదీ ఖానా ఎదురుగా, బీఎస్ఎన్ఎల్ కార్యాల యం సమీపంలో) సంప్రదించవచ్చని తెలిపారు. సంప్రదించవలసిన నంబర్లు: 9440687602, 9848890681, 9059429046.

# సిలిండర్ రేట్ పెంచడం దుర్మార్గమైన చర్య

**బిఆర్ఎస్ పార్టీ పట్టణ**

**ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** కేంద్ర బిజెపి ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ పై 993 రూపాయలు పెంచడం దుర్మార్గమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి తీవ్రంగా విమర్శించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. దేవాలయాలను మతాన్ని అడ్డుపెట్టుకుని పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వం అని వాణిజ్య సిలిండర్ ధరను 993 రూపాయలు ఒకేసారి పెంచితే వ్యాపారస్తులు ఎలా వ్యాపారం చేయగలరు వ్యాపారానికి ప్రజలకు ముడిపడి ఉన్నాయనీ మండిపడ్డారు. హోటల్లో టిఫిన్ చేయాలంటే 40 నుంచి 50 రూపాయల ఖర్చు అవుతుందనీ, భోజనం చేయాలన్న 80 నుండి 100 రూపాయలు ఖర్చవుతుంది, టీ తాగాలన్న పది రూపాయలు ఖర్చు అవుతుంది ఇంకా ఎన్నెన్నో వ్యాపారాలు గ్యాస్ ధర పెంచడం వల్ల ఇప్పుడున్న ధరలన్నీ రెట్టింపు అవుతవనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇంత ఖర్చుతో కూడిన టిఫిన్లు, భోజనాలు, టీలు మొదలగు కొనాలన్నా తినాలన్నా తాగాలన్న ఎలాగా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారనీ మండిపడ్డారు. ఇది ప్రజలపై భారం కాదా ప్రభుత్వాన్ని అడిగే నాథుడే లేడా ముక్కు పిండి వసూలు చేస్తున్న జీఎస్టీ ఇంకా ఎన్నెన్నో ప్రజలపై అధికంగా భారం మోపుతున్నారనీ నేడు తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చూసి చూడనట్లుగానే వ్యవరిస్తూ ఎవరికివారు తమ సొంత ప్రయోజనాలకే పరిమితమవుతున్నారనీ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అధిక భారాన్ని వేసి నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వల్ల ప్రజలకు నష్టమే కానీ లాభం లేదని చెప్పారు.

# ఘనంగా సీతా రాముల కళ్యాణం

**శ్రీ రామ నామ స్మరణతో మారుమోగిన చింతల హనుమాన్ దేవాలయం**

**అంగరంగ వైభంగా హనుమాన్ పల్లకి సేవ**

**హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో కార్యక్రమం**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** జిల్లా కేంద్రం లోని చింతల హనుమాన్ దేవాలయంలో శనివారం సీతా రాముల కళ్యాణ మహోత్సవం ను హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా, "శ్రీ రామ జయ రామ" నామస్మరణతో ఆలయం మారుమోగింది. ఉదయం నుంచే ప్రారంభమైన ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తాయి. మధ్యాహ్నం సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించగా, వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణోత్సవం ఎంతో వైభవంగా సాగింది. అనంతరం హనుమాన్ పల్లకి సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు భారీగా పాల్గొని పల్లకి సేవలో భాగస్వాములయ్యారు. హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కొనసాగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, ప్రసాదాలను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మొత్తంగా ఈ వేడుకలు చింతలలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపగా, భక్తులలో అపార ఆనందాన్ని కలిగించాయి.

# గన్నీ సంచుల కొరతను అధికమించేలా ప్రత్యామ్నాయ చర్యలు

**రైతుల ఖాతాల్లో నేరుగా గన్నీ సంచుల చెల్లింపులు,**

**గన్నీ సంచుల కొరతను అధిగమిస్తూ కొనుగోలు ప్రక్రియ కొనసాగింపు,**

**68 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోలు పూర్తి,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** నాగర్‌కర్నూల్ జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించిన మొక్క జొన్న కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నప్పటికీ, గన్నీ సంచుల కొరత ప్రధాన సమస్యగా ఉన్న నేపథ్యంలో కూడా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గన్ని సంచుల కొరతను అధిగమించేందుకు కోసం రైతుల సహకారం అవసరమని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణను నిరంతరాయంగా కొనసాగించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో మొత్తం 15 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడగా, ఇప్పటి వరకు సుమారు 68,000 మెట్రిక్ టన్నుల మొక్క జొన్న విజయవంతంగా కొనుగోలు చేయబడింది. ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే సుమారు 18 లక్షల గన్నీ సంచులు సరఫరా చేసి వినియోగించారు.అయితే మిగిలిన ధాన్యం కొనుగోలు పూర్తి చేయడానికి ఇంకా పెద్ద మొత్తంలో గన్నీ సంచులు అవసరమవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. సుమారు 30 లక్షల గన్నీ సంచులు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో సరఫరా తగ్గడం, లభ్యతలో అంతరాయం ఏర్పడడం వల్ల గన్నీ సంచుల కొరత ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం తలెత్తకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలను ప్రకటించింది. అన్ని సహకార సంఘాలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరియు రైతులకు సూచిస్తూ, రైతులు తమ వద్ద ఉన్న గన్నీ సంచులను స్వయంగా సమకూర్చుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

రైతులు తీసుకువచ్చే గన్నీ సంచులను నాణ్యత ప్రమాణాల మేరకు పరిశీలించి స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగీకరించిన ప్రతి గన్నీ సంచికి ప్రభుత్వం నిర్ణయించిన గన్ని సంచి రేటు ప్రకారం చెల్లింపులు చేయడం జరుగుతుందని, కలెక్టర్ స్పష్టం చేశారు.

గన్ని సంచుల వినియోగించిన ఈ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు కూడా వెల్లడించారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచుల వినియోగం, నిల్వలపై పారదర్శకత కోసం ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో గన్నీ సంచుల ధరలను స్పష్టంగా ప్రదర్శించడంతో పాటు,

రికార్డులను జిల్లా స్థాయిలో నిరంతరం తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ఇందిరమ్మ క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

**నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి,**

**మహిళల ఆర్థిక అభ్యున్నతికి ఇందిరా మహిళా శక్తి,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా శక్తి ఇందిరమ్మ క్యాంటీన్‌ను శనివారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్యాంటీన్ పనితీరును ఆయన ప్రత్యక్షంగా సమీక్షించారు. సందర్శన సందర్భంగా క్యాంటీన్‌లో వంటకాలు తయారు చేసే విధానం, పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడి, ప్రతిరోజూ భోజనం సమయానికి అందుతున్నదా, సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబనతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని, వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని కూడా ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.



అదేవిధంగా కలెక్టరేట్‌కు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలతో మాట్లాడి,

భోజనం రుచి, నాణ్యతపై వారి అభిప్రాయాలను సేకరించారు. ఆహారం రుచికరంగా, నాణ్యతతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

ఆహారం లో పరిశుభ్రత అత్యంత ముఖ్యమని, ఎట్టి పరిస్థితు ల్లోనూ నాణ్యతలో రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్యాంటీన్ నిర్వహణలో పారదర్శకత పాటించడంతో పాటు,

వంటగది నుండి పంపిణీ వరకు ప్రతి దశలో శుభ్రతను కచ్చితంగా అమలు చేయాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# రైతు వారోత్సవాలను విజయవంతం చేయాలి

**వినతుల పరిష్కారంలో ఆలస్యం వద్దు,**

**గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది,**

**99 రోజుల కార్యాచరణతో అభివృద్ధికి వేగం,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**







**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు ప్రజా పాలన సభలు దోహదపడతాయని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని బి కే ప్యాలెస్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన ప్రజా పాలన సభ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం వంటి అంశాలను కేంద్రీకరించి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తున్నదని, నియోజక వర్గస్థాయిలో సభలు ప్రజలకు ప్రభుత్వంతో నేరుగా సంభాషించే వేదికగా మారాయని కలెక్టర్ తెలిపారు.

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారాలు అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని మండలాల్లోని ప్రతి గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.సభలో గ్రామస్తులు తమ సమస్యలు, అవసరాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూమి సంబంధిత సమస్యలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణ పథకాలు, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై వినతులను స్వీకరించి పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలలో రైతు భరోసా, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, సన్న వడ్లకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి (స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలు), ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు ఉన్నాయి. అదేవిధంగా జిల్లా మరియు మండల సాధారణ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

భవిష్యత్తులో చేపట్టబోయే పథకాలలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహార పథకం, ఒకరోజు విడిచి ఒకరోజు రాగి జావా మరియు వేడి పాలు అందించే కార్యక్రమం, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ విద్యార్థులకు విస్తరించడం వంటి కార్యక్రమాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగ విద్యార్థులకు మోటార్ వాహనాల పంపిణీ, పంటల వైవిధ్యకరణ, సహజ సేంద్రియ వ్యవసాయం ప్రోత్సాహం వంటి చర్యలు కూడా తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.ప్రజా పాలనలో భాగంగా మే 4 నుంచి నిర్వహించే రైతు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రైతులకు పంట మార్పిడి లాభదాయకమైన పంటలపై నేల సాంద్రత తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన స్టాల్ ను కలెక్టర్ పరిశీలించారు ప్రతి రైతు పరిశీలించేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. సభలో వచ్చే వినతులను సంబంధిత శాఖాధికారులు వెంటనే పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అవినీతి, ఆలస్యం చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అందాల్సిన అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు బాధ్యతతో పని చేయాలని ఆయన స్పష్టం చేశారు.క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, యువత, మహిళలు, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ 99 రోజుల కార్యచరణ ప్రణాళిక ద్వారా పట్టణాలు, గ్రామాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ జిల్లా యంత్రాంగం లక్ష్యమని, తాగునీటి సమస్యల పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, విద్యా సంస్థల బలోపేతం, ప్రాథమిక ఆరోగ్య సేవల మెరుగుదల వంటి రంగాల్లో వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని, నియోజకవర్గ స్థాయి అధికారులు నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను ఆయా శాఖల అధికారులు సభలో వివరించారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడేషన్ కార్డు జారీ

**వనపర్తి అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడేషన్ కార్డు జారీ చేసేందుకు వీలుగా వనపర్తి జిల్లాలోని జర్నలిస్టులు మే, 5 లోపల దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు తప్ప మిగిలిన జర్నలిస్టులు తమ మేనేజ్మెంట్ లెటర్, సర్క్యులేషన్, అనుభవ పత్రాలతో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని అట్టి దరఖాస్తు కాపీని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అప్పగించాలని సూచించారు. జర్నలిస్టు ప్రస్తుత హోదా నిబంధనల ప్రకారం ఆన్లైన్ లో నమోదు చేయాలని, తప్పుడు హోదా పెట్టిన యెడల అట్టి దరఖాస్తు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఎడిట్ ఆప్షన్ లేనందున జర్నలిస్టులు జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు వారి దరఖాస్తులో ఏమైనా మార్పులు చేర్పులు చేయాలనుకునే వారు మే, 5 లోపు జిల్లా పౌర సంబంధాల అధికారికి నేరుగా ఫోన్ చేసి తన దరఖాస్తును డిలీట్ చేయించుకొని తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మే 5 వరకు వచ్చే దరఖాస్తులను మాత్రమే జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే తదుపరి మీడియా అక్రిడేషన్ కమిటి సమావేశంలో చర్చించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన జర్నలిస్టులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చికాగో అమరుల స్ఫూర్తితో పని గంటలు తగ్గింపుకు పోరాడాలి

**సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** చికాగో అమరుల స్ఫూర్తితో పని గంటలు తగ్గింపుకు, నాలుగు లేబర్ కోడెల రద్దుకు పోరాడాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. గోపాల్పేట మండల కేంద్రం బస్టాండ్ లో 141 వ సిపిఐ మండల శాఖ నిర్వహించిన మేడే వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో కార్మికులను 18 నుంచి 20 గంటలు పని చేయించే వారన్నారు. 8 గంటలకు తగ్గించాలని కనీస వేతనం ఇవ్వాలన్న డిమాండ్తో చికాగోలో కార్మికులు ఉద్యమించారన్నారు. అమెరికా పాలకులు జరిపిన కాల్పుల్లో పలువురు కార్మికులు అమరులయ్యారని వారి పోరాట ఫలితంగా 8 గంటల పని దినం అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటలకు 12 గంటలకు పెంచి, నాటి అమరుల పోరాటాన్ని త్యాగాన్ని పరిహాసం చేసిందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. ఫలితంగా కార్మికులు సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకొని హక్కును కూడా కోల్పోయారన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక ద్రోహి అని కార్మిక లోకం దీనికి వ్యతిరేకంగా లేబర్ కోడలు రద్దయ్యేదాకా పోరాటం సాగించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జె చంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి మంగలి శాంతన్న,పొలికెపాడు గ్రామ శాఖ కార్యదర్శి బుచ్చన్న, నేతలు కురుమూర్తి, అన్న స్వామి, నాగన్న, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి పర్యటన పై ఏర్పాటుకు సిద్దంగా ఉండాలి.

**జిల్లా కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో** జిల్లాలోని కౌటాల మండలం తుమ్మిడి హేట్టి గ్రామం వద్ద ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని రాష్ట ముఖ్య మంత్రి , మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నత అధికారుల పర్యటన త్వరలో ఉన్నందున పూర్తీ స్థాయి ఏర్పాట్లకు సిద్దంగా వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్ల పై అధికారు తో నిర్వహించిన సన్నాహాక సమావేశం లో ఎస్ పి నితికా పంత్ , అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్ ,యం.డెవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్ డి ఓ లోకేశ్వర్ రావు, తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ముఖ్య మంత్రి పర్యటన కౌటాల మండలం తుమ్మిడి హెట్టి వద్ద ప్రణహిత నది పై బరాజ్ నిర్మాణ ప్రాంతానికి పర్యటించే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లకు సిద్దంగా వుండాలని కలెక్టర్ అన్నారు. హెలిపాడ్, బాంకేడ్లు,

వేదిక, వి ఐ పి, వి వి ఐ పి,గ్యాలరి, అధికారుల పాసులు, మీడియా పాసులు, పారిశుధ్య పనులు త్రాగు నీరు, వి ఐ పి , వి వి ఐ పి లకు త్రాగు నీరు, అల్పాహారం, బోజ నాలు, ప్రజలకు త్రాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వేదిక అలంకరణ, మెడికల్ సిబ్బంది క్యాంపులతో సిద్దంగా వుండాలని విద్యుత్తు సరఫరా ప్రత్యామ్నా యంగా జనరేటర్ అందుబాటులో వుండేలా చర్యలు పర్యటన ఎలాంటి లోపాలు జరుగకుండా ఏర్పాట్లను సిద్దం చేయాలన్నారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# జిల్లాలో నీట్ పరీక్ష నిర్వహణకు

# పూర్తి ఏర్పాట్లతో సిద్ధం

### జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి** ఈ నెల 3వ తేదీన జిల్లాలో జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకపూర్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు 316 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సెంటర్ లోకి అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమతో అడ్మిట్ కార్డు, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు గల ఒరిజినల్ ఐడి కార్డ్ (ఆధార్, పాన్, స్టుడెంట్ ఐడీ కార్డ్ మొదలైనవి) వెంట తెచ్చుకోవాలని, ప్రతి అభ్యర్థి అడ్మిట్ కార్డు పై ఒక పోస్ట్ కార్డ్ సైజు ఫోటో అతికించుకొని రావాలని, అదనంగా ఒక పాస్ ఫోటో తెచ్చుకోవాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి చేతి రుమాలు, ఏదైనా మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం, బెల్టు, ఉంగరం, గొలుసు,



చెవిపోగులు మొదలైన ఆభరణాలు, ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరం, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ తీసుకురావద్దని, ఏ అభ్యర్థి వద్దనైనా అటువంటి వస్తువులు ఉన్నట్లు గుర్తిస్తే వారిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. పరీక్షా గదిలో మొబైల్ ఫోన్, పైన పేర్కొన్న ఇతర సహాయక సామగ్రి ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లయితే అది తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించబడుతుందని, అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడానికి, భవిష్యత్ పరీక్షలకు హాజరు కాకుండా నిషేధించబడుతుందని తెలిపారు. పారదర్శకమైన వాటర్ బాటిల్ కు అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని, పరీక్ష ప్రారంభం నుండి చివరి వరకు మొత్తం విడియో రికార్డ్ చేయడం జరుగుతుందని, పరిక్షా కేంద్రంలో 22 సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 28 మంది ఇన్విజిలేటర్లు, ఒక పరిశీలకుడు, ఇద్దరు చీఫ్ సూపరింటెండ్స్ ఉంటారని, వీరితో పాటు పరీక్షా విధులలో కేటాయించిన సిబ్బంది మాత్రమే ఉంటారని, ఇతరులకు ఎలాంటి ప్రవేశం లేదని తెలిపారు. పరీక్ష ముగిసే వరకు ఏ అభ్యర్థిని బయటికి పంపడం జరగదని, ప్రతి గదిలో 24 మంది విద్యార్థులు ఉంటారని తెలిపారు. పత్రికా, మీడియా విలేకరులు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు.

## నూతన కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్‌కు సత్కరించిన తాడూరు గ్రామ సర్పంచ్ మల్లన్న



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** ఇటీవల నాగర్కర్నూల్ జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ కు తాడూరు గ్రామ సర్పంచ్ మల్లన్న శనివారం తాడూరు మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల సందర్శనకు వచ్చిన సందర్భంగా సర్పంచ్ మల్లన్న సాదరంగా సత్కరించడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు.

## రామప్రభు ఆధ్వర్యంలో ప్రతీ శనివారశీ అన్నదానం కార్యక్రమం



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ ఎఫ్ సి ఐ కాలనీలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా అనేక మంది ఆపన్నులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మహాదానం అని, ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, దయాకర్, నిమ్మల రామకృష్ణ గౌడ్,రాజశేఖర్, గిరి, నాగరాజు, బాబ్జి, జె ఎమ్ శంకర్, ఉమ కిషన్,వెంకటేశ్వర్లు, కృష్ణ, గిరి, దినేష్, శ్రీరామ్ స్థానిక నాయకులు, ట్రస్ట్ సభ్యులు, ఎ ఆర్ పి టీమ్ సభ్యులు మరియు స్వచ్ఛంద సేవకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నార్తులు భోజనం చేసిన అనంతరం రామప్రభు మరియు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం సేవాభావంతో విజయవంతంగా నిర్వహించ బడింది.

## రాయవరం వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గువ్వల బాలరాజు



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** లింగాల మండలం రాయవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి నిలమ్మ కుమారుడు వివాహ వేడుకలో స్థానిక గ్రామ ఉపసర్ప ంచ్ కేతావత్ జ్యోతి శివనందన్ సనాతన ధర్మ అవగహన కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక పురాణ ఇతిహాస గ్రంథమైన భగవద్గీత ఁ రామాయణం వితరణ కార్యక్రమంలో భాగంగా గ్రంథ ప్రతులని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేతుల మీదుగా నూతన వివాహ జంట కి బహుకరించడం జరిగింది..గువ్వల బాలరాజు మాట్లాడుతు భారత దేశ స్వధర్మం పట్ల సరైన అవగాహనా కోసం చేస్తున్నా ఆధ్యాత్మిక గ్రంథ వితరణ కార్యక్రమం విన్నుత్న ప్రయత్నం ఆనంద నీయం శుభపరిణామం అని హార్షం వ్యక్తం చేసారు ఈ వివాహ వేడుక గ్రంథ వితరణ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాత్లావత్ శంకర్, ముడావత్ శ్రీనివాసులు, సేవ్వ సైదులు, ఇడగోటి ఆనంద్, మద్దిలేటి, శివకృష్ణ, ఆంజనేయులు, బాలరాజు, వంశీ, మహేష్, శివ, కృష్ణ, శ్రీను, బాషు తదితరులు పాల్గొన్నారు..

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట.

### దుమ్ముగూడెంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత బ్యూరో.** రాష్ట్రంలో పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు నిర్వహించారు.ముందుగా బండిరేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన, సమగ్ర విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఈ పాఠశాల ద్వారా విద్యతో పాటు వసతి, పోషకాహారం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అనంతరం చింతగుప్ప నుంచి బురద మడుగు వరకు బీటీ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ రహదారి పూర్తయితే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ఉపయోగం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ములకపాడు గ్రామంలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌తో కూడిన మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కూడా మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామీణ యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి స్టేడియంలో సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యాలు కల్పిస్తున్నామని, రైతులకు ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహిస్తూ వారం రోజుల్లోనే నగదు చెల్లింపులు చేస్తున్నామని వివరించారు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ

ఈ అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లా డుతూ యంగ్ ఇండియా పాఠశాల ద్వారా జిల్లాలో విద్యా రంగంలో మెరుగుదల సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ఠ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్నిఫర్ జాగిలం “సింధు” కోసం ఆధునిక ప్రారంభం.

### జిల్లా ఎస్పీ డి.జానకి





**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖలో స్నిఫర్ జాగిలం “సింధు” కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఆధునిక జిల్లా ఎస్పీ ఈ రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేర నియంత్ర ణలో స్నిఫర్ జాగిలాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా పేలుడు పదార్థాల గుర్తింపు, అనుమానాస్పద వస్తువుల పరిశీలన వంటి సందర్భాల్లో జాగిలాలు పోలీసులకు ఎంతో సహాయపడుతున్నాయని తెలిపారు. “సింధు” ఇప్పటికే శిక్షణ పొందిన నైపుణ్యంతో భద్రతా చర్యల్లో కీలక పాత్ర పోషించనుందని చెప్పారు.సింధు కోసం ఏర్పాటు చేసిన ఈ ఖవఅఅవశ్రీ ను ఆధునిక సదుపాయాలతో నిర్మించామని, ఇందులో శుభ్రత, సరైన గాలి ప్రవాహం, విశ్రాంతి కోసం అనుకూల వాతావరణం, తాగునీరు మరియు శిక్షణకు అవసరమైన వసతులు కల్పించినట్లు ఎస్పీ తెలిపారు.జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి డాగ్ స్క్వాడ్ (జాగిలాల దళం)ను అభివృద్ధి చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని శిక్షణ పొందిన జాగిలాలను అందుబాటు లోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రత్నం ఎస్పీ సురేష్ కుమార్, లు కృష్ణయ్య, పోలీస్ అధికారులు, జాగిలాల దళం సిబ్బంది పాల్గొన్నారు.